## క్లుప్తంగా

### తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**కాశిబుగ్గ:** తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన శివనగర్ రైల్వే స్టేషన్ వెనుక ప్రాంతంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ ప్రాంతానికి చెందిన పూజారి రవి.. పక్షవాతం చికిత్స కోసం ఈనెల 23న ఇంటికి తాళం వేసి తాళం చెవులను తన తమ్ముడు పూజారి భాస్కర్ ఇచ్చి రాజస్థాన్ వెళ్లారు. ఈక్రమంలో రవి ఇంటిలోని మొక్కలకు భాస్కర్ భార్య రోజూ నీళ్లు పోస్తుండేది. పని ఒత్తిడి కారణంగా శుక్రవారం వెళ్లలేదు. శనివారం మొక్కలకు నీళ్లు పోయడానికి వెళ్లగా ఇంటి తలుపు తాళాలు పగలకొట్టి ఉండడాన్ని ఆమె గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చింది. బీరువాలోని 15 తులాల బంగారం, పావు కిలో వెండి, రూ. 45వేల నగదు చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. సమాచారం అందుకున్న మిల్స్‌కాలనీ సీఐ సురేష్‌కుమార్.. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. బాధితుడి తమ్ముడు భాస్కర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

**కాజీపేట రూరల్:** ప్రపంచ ఎలక్ట్రీషియన్ డేను పురస్కరించుకొని కాజీపేట ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేటలో శనివారం కాజీపేట చౌరస్తా నుంచి డీజిల్ కాలనీ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సిరిల్ లారెన్స్ అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. అధ్యక్షుడు పోగుల జాక్సన్, అసోసియేషన్ సభ్యులు శేషాద్రి, భాస్కర్, కుమార్, సురేష్‌కుమార్, రిజ్వాన్, గోపి, స్వామి, లింగస్వామి, మహమూద్, మీరాషేక్, ప్రసాద్, రవికుమార్, మోసిన్, రహీం, నాగరాజు, అమర్‌నాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కాజీపేట రూరల్:** రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కాజీపేట 62వ డివిజన్ సోమిడి ఎస్సీకాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద కార్పొరేటర్ రవీందర్ యాదవ్ శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎన్‌పీడీసీ డైరెక్టర్ మెరుగు రాజయ్యయాదవ్, డాక్టర్ శ్రావణ్, దాడబోయిన వీరాస్వామి, మాచర్ల జయాకర్, నీల, బండారి సురేందర్, రవికుమార్, కుమ్మరి స్వామి, తిప్పారపు మల్లేష్, మంద కుమారస్వామి, సాంబరాజు, రావు, నాగరాజు, ప్రసన్నలత, శ్రీను, బైరబోయిన రమేష్, దొంగల కుమార్, శివరాం పాల్గొన్నారు.

### మానసిక ఉల్లాసానికి దోహదం

**విద్యారణ్యపురి:** సాంస్కృతిక పోటీలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని ప్రముఖ జానపద గేయ రచయిత ఇమ్మడి లక్ష్మణాచారి అన్నారు. ఏబీవీపీ హనుమకొండలో సామ జగన్మోహన్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాకతీయ హెరిటేజ్ -2024లో భాగంగా క్రీడా సాంస్కృతిక పోటీలు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో జానపద గేయ రచయిత వడ్డెర శ్రీనివాస్‌రెడ్డి, కూచిపూడి నృత్యకారిణి, గిన్నీస్ వరల్డ్ రికార్డు గ్రహీత సిరిమల్ల చంద్రస్మిత, విభాగ్ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్, ఏబీవీపీ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఆరెపల్లి సుజిత్ పాల్గొన్నారు.

### బీసీ సంఘం అధ్యక్షుడిగా రవి

**ఖిలా వరంగల్:** తెలంగాణ బీసీ ప్రజా సంఘం తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడిగా శివనగర్‌కు చెందిన నూనె రవి నియమితులయ్యారు. ఈమేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్, రాష్ట్ర ఇన్‌చార్జ్ బండారు దేవేందర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలికి సన్మానం**

**కాజీపేట రూరల్:** హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలిగా కాజీపేట సోమిడి ప్రాంతానికి చెందిన దాడబోయిన ప్రియాంక యాదవ్ ఎన్నికయ్యారు. ఈమేరకు ఆమెను 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు శనివారం సన్మానించారు.

### తివారీ మృతి విచారకరం

**హన్మకొండ:** ఇండియా - చైనా ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సూరజి తివారీ మృతికి అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు ఇల్లందుల శోభన్‌బాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బిహార్ రాష్ట్రం రోహ్‌తాస్‌పూర్ జిల్లా మోసాహెబ్‌పూర్‌కు చెందిన సూరజీ తివారీ (90).. తీవ్ర శ్వాసకోశ వ్యాధితో బాధపడుతూ ఈనెల 16న తుది శ్వాస విడిచారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

### గంజాయి వ్యాపారి అరెస్ట్

**హసన్‌పర్తి :** గంజాయి వ్యాపారం చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. అలాగే అతని వద్ద నుంచి 2.100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ గోపి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన పిట్టల నాగరాజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారికి రిటైల్‌గా గంజాయి విక్రయిస్తుంటాడు. కాగా ఇటీవల ఇద్దరు మైనర్లతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు అతని వద్ద గంజాయి కొనుగోలు చేసి, వాహనంపై నగరానికి వస్తు హసన్‌పర్తి పోలీసులకు చిక్కారు. ఈసందర్భంగా పోలీసులు నిందితులను విచారించగా వాస్తవాలు వెల్లడించారు. జమ్మికుంటకు చెందిన పిట్టల నాగరాజు వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి చిన్నచిన్న ప్యాకెట్లుగా కట్టి విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో అంగీకరించారు. దీంతో శనివారం పిట్టల నాగరాజు గంజాయి విక్రయించేందుకు వస్తున్న క్రమంలో హసన్‌పర్తి సెంటర్‌లో పోలీసులకు చిక్కాడు.

# అవార్డు గ్రహీతలకు అభినందనలు

**హసన్‌పర్తి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు అందుకున్న వారిని పలువురు అభినందించారు. జాతీయస్థాయి వీర్‌గాథ్ - 3.0 అవార్డును హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి అందుకున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా అవార్డు, రూ.10వేల నగదుతోపాటు ప్రశంస పత్రం అందుకుంటున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతరామ్‌కర్ణ తెలిపారు 'ఝాన్సీ లక్ష్మీబాయి కలలోకి వచ్చి నీవు దేశానికి సేవలు ఎలా చేస్తావు' అనే అంశంపై ఇటీవల నిర్వహించిన పెయింటింగ్‌లో హరిచందన పాల్గొని ప్రతిభ కనబరిచి వీర్‌గాథ్ 3.0కి ఎంపికైనట్లు వివరించారు. ఈమేరకు ఆమెను హెచ్‌ఎంతో పాటు ఉప ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

**ఉత్తమ అధ్యాపకురాలికి..**

**హసన్‌పర్తి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ అధ్యాపకురాలిగా అవార్డు అందుకున్న హసన్‌పర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.సునీతను పలువురు సన్మానించారు. హసన్‌పర్తిలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ కోశాధికారి చకిలం రాజేశ్వర్‌రావు, వాసవి క్లబ్ కార్యదర్శి పునవర్ధన్, కోశాధికారి నాగమళ్ల మాధవశంకర్, జోన్ చైర్మన్లు చిదర కరంచంద్, శంకర్, గౌరిశెట్టి కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షుడు వెలగందుల భీష్మనాథం తదితరులు పాల్గొన్నారు.



వరంగల్: తహసీల్దార్ ఇక్బాల్‌ను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



హన్మకొండ చౌరస్తా: రమేష్‌ను సన్మానిస్తున్న పద్మశాలి పరపతి సంఘం సభ్యులు

**తహసీల్దార్ ఇక్బాల్‌కు..**

**వరంగల్:** గణతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవా అవార్డు అందుకున్న వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ అహ్మద్‌ను బీఆర్‌ఎస్ నాయకులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జన్ను ప్రమోద్‌కుమార్, పోలెపాక గోపి, జన్ను శ్యామ్, అనిల్‌కుమార్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్మికురాలికి..**

**కాశిబుగ్గ:** 35వ డివిజన్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికురాలు వేల్పుల ఏస్తేరా.. గణతంత్ర వేడుకల్లో బెస్ట్ వర్కర్ అవార్డు అందుకున్నారు. ఈమేరకు ఆమెను శివనగర్ వాటర్ ట్యాంక్ వద్ద కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో జవాన్లు జన్ను ప్రేమ్‌రాజ్, పోలెపాక కొమురెల్లి, మైదం అశోక్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తమ ఉద్యోగికి..**

**హన్మకొండ చౌరస్తా:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ విభాగం (డాగ్ స్క్వాడ్)లో ఉత్తమ సేవా పతాకాన్ని అందుకున్న జీ.రమేష్‌ను శ్రీభక్త మార్కండేయ పద్మశాలి పరపతి సంఘం ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. 4వ డివిజన్ రెడ్డికాలనీలోని సంఘం భవనంలో పరపతి సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నరేందర్, మహేందర్, రాజేందర్, శ్రీధర్, మహేష్, శ్రీనివాస్, సురేష్, సారంగపాణి, నవీన్, రాజు పాల్గొన్నారు.

**ఉత్తమ వైద్యుడికి..**

**కాశిబుగ్గ:** రాష్ట్ర ఉత్తమ వైద్య సేవా అవార్డును ఆర్థోపెడిక్ సర్జన్, వరంగల్ సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దిడ్డి శ్రావణ్‌కుమార్ అందుకున్నారు. ఈమేరకు ఆయనకు వరంగల్ సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి డైరెక్టర్లు, వైద్యులు రమేష్‌కుమార్, అజిత్ మహమ్మద్, తిరుపతిరెడ్డి, పోలా నటరాజ్, బందెల మోహన్‌రావు, దినేష్, లక్ష్మీనారాయణ, ప్రసాద్‌రెడ్డి, రాంచందర్ ధరక్, రవి, కస్తూరి ప్రమీల, లక్ష్మి దీపక్, శ్రవణ్, శ్రీనివాస్, మహేందర్ అభినందనలు తెలిపారు.

# కేసు నమోదును ఖండిస్తున్నాం..



మాట్లాడుతున్న రబ్బానీ

**కాజీపేట అర్బన్:** విధులు సక్రమంగా నిర్వర్తించిన వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ రమేష్‌చందర్‌పై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎక్సైజ్ కానిస్టేబుల్స్ అండ్ హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రబ్బానీ తెలిపారు. హనుమకొండ ఎక్సైజ్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడుంబా నిర్మూలనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి, గుడుంబా నిర్మూలను కృషి చేస్తున్న అధికారిపై గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం దారుణమని అన్నారు. సీఐపైనే కేసు నమోదైతే కిందిస్థాయి ఉద్యోగుల మనోస్థైర్యం దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. కేసును పారదర్శకంగా విచారణ చేపట్టి సీఐకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లెపెల్లి రమేష్, వైస్ ప్రెసిడెంట్ ముత్యాల రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ రొయ్య రాజ్‌కుమార్, కోశాధికారి జక్కుల కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

### 'ట్రెసా' క్యాలెండర్ ఆవిష్కరణ



**హన్మకొండ అర్బన్:** హనుమకొండ తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) క్యాలెండర్, డైరీని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో ట్రెసా అధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గనిపాక రాజ్‌కుమార్ అధ్యక్షతన శనివారం జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో కార్యదర్శి ఇర్ఫాన్, అసోసియేషన్ బాధ్యులు, తహసీల్దార్లు ఏవీ.భాస్కర్, ఎండీ.రియాజుద్దీన్, జగన్‌మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, ఫణికుమార్, అబిద్ అలీ, గౌరిశంకర్, విశ్వనారాయణ, జ్యోతి వరలక్ష్మీదేవి, సురేష్‌కుమార్, సూర్యనారాయణ, సంతోష్, విఠల్, శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్, శంకర్, కిరణ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

**డీవైఎఫ్ఐ క్యాలెండర్..**

**కాజీపేట అర్బన్:** డీవైఎఫ్ఐ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టరేట్‌లోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ శనివారం ఆవిష్కరించారు.

**సిద్ధివినాయక క్యాలెండర్..**

**నయీంనగర్:** గ్రేటర్ వరంగల్ 6వ డివిజన్ సిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి - నీలిమారెడ్డి దంపతులు శనివారం ఆవిష్కరించారు. 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ క్యాలెండర్..**

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో మాజీ ఎంపీ సీతారాంనాయక్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, బానోత్ వెంకట్ నాయక్, తదితరులు శనివారం ఆవిష్కరించారు.

**పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్యాకెట్ డైరీ..**

**కాజీపేట రూరల్:** కాజీపేట పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రైల్వేస్ -2024 నూతన సంవత్సర ప్యాకెట్ డైరీని శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైల్వే ఆస్పత్రి డాక్టర్ నరేందర్ హిర్వాని, జోనల్ సెక్రటరీ విద్యాసాగర్, అధ్యక్షుడు కృష్ణమూర్తి, సెక్రటరీ గుర్రపు సుధాకర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి



వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్

**కేయూ క్యాంపస్:** సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో శనివారం మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో ఆయన ముచ్చటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ మానస, రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, ఆనంద్, నాయిని లక్ష్మారెడ్డి, డాక్టర్ పులి అనిల్‌కుమార్, నాగపురి దయాకర్, సయ్యద్ అప్సర్, మల్లారెడ్డి, వాకర్స్ పాల్గొన్నారు.

**ఆలయంలో ఎమ్మెల్యే పూజలు**

**హన్మకొండ:** హనుమకొండ ఎన్జీవోస్‌కాలనీలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం పూజలు చేశారు. మొదటిసారి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేను దేవాలయ కమిటీ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, నాయకులు నాగరాజు, తాళ్లపల్లి సుధాకర్, అనుకోటి పున్నం, కోటేశ్వర్ రావు, తాళ్లపల్లి రవీందర్, మండల సమ్మయ్య, రాజేశ్వర్ రావు, తాళ్లపల్లి మేరీ, మట్టెపల్లి మోహన్ పాల్గొన్నారు.

# గణిత పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

**కాజీపేట అర్బన్:** గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా హంటర్‌రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్‌లో తెలంగాణ గణిత ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గణిత ప్రతిభా పరీక్షను శనివారం నిర్వహించారు. మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లాస్థాయిలో గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించి ప్రశంస పత్రాలు అందజేసినట్లు గణిత ఫోరం అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి రాధ, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసస్వామి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రశంస పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

### సిమెంటు దుకాణంలో చోరీ

**వరంగల్:** మధురానగర్‌లో కాలనీలోని తిరుమల ఐరన్ అండ్ హార్డ్‌వేర్ దుకాణంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగిందని సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తెలిపారు. రూ.35వేల విలువైన సొత్తును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని పేర్కొన్నారు. రూ.19వేల నగదు, 16వేల విలువైన రెండు సెల్‌ఫోన్లు చోరీకి గురైనట్లు చెప్పారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్త

**హసన్‌పర్తి:** మారుతున్న పోటీ ప్రపంచంలో ప్రతీవిద్యార్థి తన గమ్యాన్ని ముందే నిర్దేశించుకుని దానికనుగుణంగా కష్టపడుతూ క్రమశిక్షణతో ముందుకు సాగితే లక్ష్యాన్ని చేరుకోవచ్చని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త సూచించారు. ఏకశిల పాఠశాలల వార్షికోత్సవం పెంబర్తిలోని ఏకశిల టెక్నో స్కూల్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్‌హై మాట్లాడుతూ దేశాభివృద్ధిలో తరగతి గది పాత్ర ప్రధానమైందని వివరించారు. కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి, సినీ కళాకారుడు కేవీ.ప్రదీప్, ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్లు గౌరు రాజిరెడ్డి, బేతి కొండల్‌రెడ్డి, గౌరు సువిజారెడ్డి, ముచ్చ జితేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు దినేష్‌రెడ్డి, బేతి శైలజారెడ్డి, ముచ్చ స్వప్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం



**కాజీపేట రూరల్:** తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో హనుమకొండ డిస్ట్రిక్ట్ అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా) ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మడికొండ సీఐ వేణు, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల అధినేత తాళ్ల మల్లేషం, బన్సాల్ క్లాసెస్ జూనియర్ కళాశాల అధినేత వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. హడుప్సా అధ్యక్షుడు వర్ధమాన్ జనార్దన్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి శంకర్, స్పోర్ట్స్ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, షణ్ముఖచారి, వంశీ, బుచ్చిబాబు, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, సంతోష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సతీష్‌కుమార్, సంపత్‌రెడ్డి, ఆర్.నవీన్‌రెడ్డి, రామారావు, వెంకటేశ్వర్‌రావు, ఎస్.అమరేందర్‌రెడ్డి, ఎం.నితిన్‌చంద్ర, పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలి

**హసన్‌పర్తి:** అధ్యాపకులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలని బిట్స్ పిలానీ, హైదరాబాద్ ప్రొఫెసర్ చిత్తరంజన్ సూచించారు. భీమారంలోని ఎస్‌వీఎస్ కళాశాలలో 'ఏరికోన్ -24' అంశంపై రెండురోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని చెప్పారు. ఎస్‌వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు మాట్లాడుతూ పరిశోధనకులకు ఇలాంటి సదస్సులు ఎంతగానో దోహదపడుతాయని వివరించారు. మారుతున్న కాలనుగుణంగా అధ్యాపకులు తమ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని సూచించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 400మంది అధ్యాపకులు తమ పరిశోధక పత్రాలు సమర్పించారు. సదస్సులో యూఎస్ఏకు చెందిన ప్రొఫెసర్ రోమన్ అత్రి, ప్రొఫెసర్ ఎడ్వర్డ్, ఎస్‌వీఎస్ విద్యాసంస్థల సెక్రటరీ ఎర్రబెల్లి అనూప్‌కుమార్, డాక్టర్ ఈవీ.రావు, డాక్టర్ హర్షిణి పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న అతిథులు

### వైభవంగా భరతమాత పూజోత్సవం

**వరంగల్:** వరంగల్ ఎల్బీనగర్ 21వ డివిజన్‌లోని లక్ష్మీగణపతి దేవాలయ ఆవరణలో శనివారం భరతమాత పూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ హిందూ సేవా సమితి నోముల రతన్ మాట్లాడుతూ స్త్రీని, శక్తిగా, తల్లిగా, అలాగే స్త్రీని గౌరవించడం, పూజించడం హిందూ ధర్మంలో ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ పిల్లి వెంకటేశ్వర్లు, ఎల్బీనగర్ కాలనీవాసులు అపురూప రజనీష్ నేత, కుమ్మరి రాజేందర్, చిన్న సాంబమూర్తి, గౌరిశెట్టి శ్రీధర్, మోహన్, విజయ, మౌనిక, లక్ష్మి, రమాదేవి పాల్గొన్నారు.

# 1నుంచి సీఐటీయూ జాతీయ సభలు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

**కేయూ క్యాంపస్:** ఈనెల 31నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు హనుమకొండ ఫాతిమానగర్‌లోని బాలవికాస్‌లో నిర్వహించనున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) జాతీయ వర్కింగ్ కమిటీ జాతీయ సభలను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈమేరకు జాతీయ సమావేశాల పోస్టర్లను కాకతీయ యూనివర్సిటీలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీసవేతన చట్టం అమలుచేయాలని సూచించారు. ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని, పంటలకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. బహిరంగ సభకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ.రాఘవులు, సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు రవి, ప్రభాకర్ రెడ్డి, బొట్ల చక్రపాణి, సారంగపాణి, పుల్ల అశోక్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

**హన్మకొండ చౌరస్తా:** ఫిబ్రవరి 1నుంచి 3వ తేదీ వరకు కాజీపేట ఫాతిమాలోని బాలవికాసలో సీఐటీయూ అఖిల భారత వర్కింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించనున్నట్లు సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు సారంగపాణి తెలిపారు. ఈనెల 31వ తేదీన వేయిస్తంభాల గుడి నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం గార్డెన్‌లో సభను నిర్వహించనున్నట్లు వివరించారు. ఈమేరకు హనుమకొండ చౌరస్తాలోని జీవన్‌లాల్ కాంప్లెక్స్‌లో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజేష్, శివ, వీరేష్, జ్యోతి, ఈశ్వర్, రమేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

# కార్మిక ర్యాలీని విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకుడు

**వరంగల్:** భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ), అఖిల భారత విప్లవ కార్మిక సంఘాల ఐక్యవేదిక (మాస) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న కార్మిక ర్యాలీని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆరెల్లి కృష్ణ, శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నగరంలో ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారం చేపట్టిన మోదీ ప్రభుత్వం.. ప్రభుత్వరంగ సంస్థల అభివృద్ధిని పక్కన పెట్టి ప్రైవేటీకరించడానికి చర్యలు వేగవంతం చేసిందని వివరించారు. 2019లో రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ రూపాన్ని మార్చి మానిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో వేగంగా అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగానే ఎల్ఐసీ, బ్యాంక్‌లు, రైల్వేలు, బీఎస్ఎన్ఎల్, ఆయిల్ కంపెనీలు, ఓడరేవులు, విమానయానం, రవాణా వ్యవస్థలు, ప్రభుత్వ గిడ్డంగులను ప్రైవేటీకరిస్తున్నట్లు ధ్వజమెత్తారు. కార్మికుల హక్కులను హరిస్తూ, వారితో వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ నాయకులు సీతారామయ్య, రాసిద్దున్, అనురాధ, శివబాబు, శ్రీధర్, వరదయ్య, మదార్, సాయిలు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

**విద్యారణ్యపురి:** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈనెల 29న హనుమకొండ కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ తెలిపారు. హనుమకొండలోని రాంనగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రూ.5,700 కోట్ల వరకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్లు బకాయి ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు ప్రభుత్వ విద్యారంగ సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, బాధ్యులు మంద కార్తీక్, జస్వంత్, ప్రదీప్, చరణ్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటికి తప్పని తిప్పలు

- పడమర కోటలో సమయపాలన లేని నల్లా నీరు
- కమ్యూనిటీ హాల్ ఎదుట ఖాళీ బిందెలతో మహిళల నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న స్థానికులు

**ఖిలా వరంగల్:** నగరంలోని 37వ డివిజన్ పడమర కోట ఎస్సీ కాలనీలోని మహిళలు తాగునీటి కోసం రోడ్కెక్కారు. పడమరకోట జంక్షన్‌లోని మున్సిపాలిటి కమ్యూనిటీ హాల్ ఎదుట ఖాళీ బిందెలతో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా నీటి సమస్యను పరిష్కరించడం లేదని వాపోయారు. శీతాకాలమే ఇలా ఉంటే వేసవిలో నీటి ఎద్దడి ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నారని, క్షేత్రస్థాయిలో మాత్రం సరిగా నీరు రావడం లేదని వాపోయారు. కాలనీకి మూడు రోజులకోసారి కుళాయి ద్వారా రాత్రి సమయంలో అరకొరగా నీటి సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, ఏఈ స్థాయి అధికారికి సమాచారం అందజేసినా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.

### ప్రజా ఉద్యమాలకు గౌరవం

**హన్మకొండ:** హక్కుల సంఘాలు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించడమే కాకుండా తెలంగాణలో కేసీఆర్ నియంత తరహా పాలన అంతంకోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ప్రజా ఉద్యమాలను గౌరవించినట్లేనని ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి పొందిన ప్రొఫెసర్ కోదండరాంను హైదరాబాద్‌లో ఓబీసీ నాయకులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాది మహమ్మద్ మహమూద్, బీసీ నాయకులు కూనూరు రంజిత్‌గౌడ్, కంకటి సాగర్ పాల్గొన్నారు.